WWW.EPAPER.MAHAADAILY.COM

Follow: @ANNTELUGU

# మహా పత్రిక

రంగారెడ్డి

వికారాబాద్

01-11-2024 | శుక్రవారం, హైదరాబాద్





## ట్రాఫిక్ గాలికి.. వసూళ్లకు పరుగులు..

- నగరంలో ఎక్కడికక్కడే నిలుస్తున్న ట్రాఫిక్
- సమస్య పరిష్కారంపై ట్రాఫిక్ పోలీసుల దృష్టేది?

02

# బిల్లులు వసూలు చేస్తేనే జీతాలు

- ఉద్యోగుల వేతనాలకు జీహెచ్ఎంసీ వెంపర్లాట
- కనీసం రూ.100 కోట్లయినా వసూలు చేయండి
- బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లపై ఉన్నతాధికారుల ఒత్తిడి

"జీహెచ్ఎంసీలో విచిత్ర పరిస్థితి నెలకొన్నది.. ప్రభుత్వ ఉద్యోగులకు 1న జీతాలు ఇస్తున్నామని సర్కారు గొప్పలు చెబుతుంటే...వచ్చే నెలలోనైనా కనీసం 1న ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని ప్రతి నెలా చివరి వారంలో బల్దియా ఆరాటపడుతున్నది. కానీ జీహెచ్ఎంసీ ఆర్థిక విభాగం ఆరాటం.. ఆచరణలో సాధ్యపడడం లేదు.. దీనికి కారణం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న బల్దియాను ఆదుకోవడంలో ప్రభుత్వం 'చే'తులెత్తేయడమే.. ఈ పరిస్థితుల్లో ఖజానాను స్వతహాగా బలోపేతం చేసుకునేందుకు ఆస్తిపన్ను వసూలు చేస్తేనే జీతాలు ఇస్తామంటూ కొత్త రాగం ఎత్తుకోవడం ఉన్నతాధికారులకే చెల్లింది.

- మహా, రంగారెడ్డి



జీహెచ్ఎంసీ ఖజానా నానాటికీ బక్కచిక్కిపోతున్నది.. వాస్తవంగా సంస్కరణలతో ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్ల మెరుగుదల, నిర్మాణ రంగ అనుమతుల ద్వారా ఆదాయం, ఖర్చుల భారం తగ్గించుకోవడం..కానీ ఆస్తిపన్ను వసూళ్లలో కొందరు బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ల చేతివాటం, రెసిడెన్షియల్ నుంచి కమర్షియల్ కేటగిరీలోకి మారిన భవనాలపై ఫోకస్ చేయకపోవడం, కొత్త భవనాల అసెస్‌మెంట్‌లో నిర్లక్ష్యం , దాదాపు రూ. 6,900 కోట్ల ఆస్తిపన్ను బకాయిల రాబడిలో పనితీరు శూన్యమనే చెప్పాలి. ఇక గతంలో కంటే నిర్మాణ రంగ అనుమతులు తగ్గడం, ఇప్పటి వరకు రూ.200 కోట్ల మేర లోటు ఏర్పడింది. ఇక ఖర్చుల భారం తగ్గించుకోవాల్సిన సమయంలో ఒకవైపు కార్పొరేటర్లు ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం పేరిట టూర్లు వేయగా, దాదాపు రూ.కోటిన్నర ఖర్చు కావడం కొసమెరుపు.

మిగతా 2లో



ఇంటి ముందు ముగ్గువేస్తున్న వారిపైకి

## దూసుకెళ్లిన కారు.. ఇద్దరికి తీవ్ర గాయాలు..

**మహా, మధ్యప్రదేశ్ :**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఇండోర్‌లో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఇంటి ముందు ముగ్గు వేస్తున్న ఓ బాలిక, మహిళపైకి దూసుకెళ్లింది. సోమవారం ఉదయం రద్దీగా ఉన్న ఓ వీధిలో ఇంటి ముందు 14 ఏళ్ల బాలిక, 21 ఏళ్ల మహిళ ముగ్గు వేస్తున్నారు. ఆ సమయంలో అతి వేగంగా వచ్చిన కారు.. అదుపుతప్పి వీరిపైకి దూసుకెళ్లింది. ఈ ఘటన అనంతరం డ్రైవర్ కారును అక్కడే వదిలేసి పరారయ్యాడు. ఈ ప్రమాదంలో బాలిక, మహిళకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది.




ప్రైవేట్ ట్రావెల్ బస్సు

## ఢీకొని వ్యక్తి మృతి..

జీడిమెట్లలో ఘటన

**మహా, హైదరాబాద్ :** ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన జీడిమెట్ల పరిధి షాపూర్‌నగర్ చౌరస్తాలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రహదారి దాటుతున్న వ్యక్తిని వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పాదచారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.



## పండుగపూట విషాదం..

### హై టెన్షన్ వైర్ తగిలి బాలుడికి తీవ్ర గాయాలు

**మహా, హైదరాబాద్ :**

వెలుగులు నింపాల్సిన దీపావళి పండుగ వారి కుటుంబంలో చీకట్లను మిగిల్చింది. దీపాల పండుగను ఎంతో ఘనంగా జరుపుకోవాలని ఆశపడ్డ వారికి తీవ్ర నిరాశే మిగిలింది. వివరాల్లోకి వెళ్తే.. దీపావళి పండగ సందర్భంగా లైటింగ్ ఏర్పాటు చేస్తుండగా, ఇంటి పైనుంచి వెళ్తున్న హై టెన్షన్ వైర్ తగిలి బాలుడి శరీరం పూర్తిగా కాలిపోయింది. ఈ విషాదకర సంఘటన అంబర్‌పేటలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దీపావళి పండగ సందర్భంగా లైటింగ్ ఏర్పాటు చేస్తుండగా, ఇంటి పైనుంచి వెళ్తున్న హై టెన్షన్ వైర్ తగిలి అభి(14) అనే బాలుడి శరీరం పూర్తిగా కాలిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాలుడిని చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, అభి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కుల గణన కోసం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం: మంత్రి పొన్నం



**మహా, హైదరాబాద్ :**

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు..దేశంలో మొదటిసారి సమగ్ర కుల గణన ప్రక్రియ ఈనెల 6 వ తేదిన ప్రారంభమవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సమగ్ర సర్వే సక్రమంగా జరిగి భవిష్యత్‌లో అందరికి సమ న్యాయం జరిగేలా అందరు సహకరించాలన్నారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా గ్రామీణ ప్రాంతాలలో అధికారులకు సహకరించాలని సూచించారు. 150 ఇళ్లకు అధికారుల బృందం సమగ్ర సమాచార సేకరణ చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలన్నారు.